టెంపుల్ బస్టాపులో మద్యం దుకాణమా?

- త్వరలో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు
- ఫుట్‌పాత్‌పై గ్రిల్స్ ఏర్పాటు చేసిన షట్టర్ నిర్వాహకులు
- మద్యం దుకాణానికి అద్దెకు ఇచ్చేందుకేనంటూ చర్చ
- వైన్స్ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న స్థానికులు



టెంపుల్ బస్టాపులో మద్యం దుకాణం కోసం ఏర్పాటు చేసిన గ్రిల్స్

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపు అంటే తెలియని వారుండరు. 30 ఏళ్లుగా అక్కడ ఆర్టీసీ బస్టాపు కొనసాగుతోంది. సమీపంలోనే వేంకటేశ్వరస్వామి ఆలయం ఉండడంతో దీనికి టెంపుల్ బస్టాపు అనే పేరు వచ్చింది. అంతటి ప్రాముఖ్యత ఉన్న ఆ ప్రాంతం ప్రస్తుతం మందు బాబులకు కేరాఫ్ కానుందా? అంటే అక్కడి జనం అవుననే చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇక్కడ మద్యం దుకాణం ఏర్పాటు చేయడానికి అవకాశం లేదు. కానీ ఎక్సైజ్ అధికారుల సహకారం, అధికార పార్టీ అండదండలతో అక్కడ మద్యం దుకాణం ప్రారంభించే అవకాశం ఉందని స్థానికంగా చర్చ నడుస్తోంది. అదే జరిగితే బస్టాపు, ఆలయ పరిసర ప్రాంతాల పరిస్థితి దారుణంగా ఉంటుందని స్థానికులు వాపోతున్నారు.

గతాన్ని తెరమీదకు తెస్తూ..

బాలాజీనగర్ డివిజన్ పరిధిలోకి వచ్చే కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపులో డిసెంబరు 1 నుంచి కొత్తగా మద్యం దుకాణం తెరుస్తున్నారన్న వార్త వినిపిస్తోంది. అక్కడి షట్టర్ నిర్వాహకులు లాటరీలో పాల్గొన్నప్పటికీ మద్యం షాపు రాలేదు. వారికి షాపు రాలేదని తెలుసుకున్న కొందరు తమకు అద్దెకు ఇవ్వాలని ప్రతిపాదనలు తెరమీదకు తెచ్చినట్లు తెలిసింది. గతంలో ఇక్కడ ఇచ్చే అద్దెకు మూడింతలు ఎక్కువగా వస్తుందని తెలుసుకున్న నిర్వాహకులు అద్దెకు ఇచ్చే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. 20ఏళ్ల క్రితం అదే ప్రాంతంలో వైన్స్ దుకాణం నడిపిన విషయాన్ని తెర మీదకు తెచ్చి తాజాగా కొత్తగా దుకాణం ఏర్పాటుకు అడ్డంకులు లేకుండా చూస్తున్నారట. అప్పట్లో ఇంత జనసంచారం లేదు. గతం చెప్పి ప్రస్తుత పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుంటే జనానికి అధికారులే సమస్య సృష్టించినవారవుతారని స్థానికులు అంటున్నారు.

అధికారుల కనుసన్నల్లోనే..?

ఇక్కడ ఎటువంటి అనుమతుల్లేకుండా పాదచారులు నడిచే ప్రాంతం కూడా ఆక్రమించి గ్రిల్స్ ఏర్పాటు చేశారు. గతంలో పండ్ల దుకాణం ఉండేది. నెలరోజుల క్రితం నాలుగు అడుగుల మేర బయటకు వచ్చి గ్రిల్స్ పెట్టించారు. జీహెచ్ఎంసీ మూసాపేట్ అధికారులు వచ్చిచూసి వెళ్లిపోయినట్లు తెలిసింది. దీనిపై సర్కిల్ టౌన్‌ప్లానింగ్ టీపీఎస్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఏసీపీ కరుణాకర్‌ను ఫోన్‌లో సంప్రదించే ప్రయత్నం చేసినా వారు అందుబాటులోకి రాలేదు.

భక్తులకు ఇబ్బందులు..

టెంపుల్ బస్టాపులో మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే ఆలయానికి వచ్చే భక్తులు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారు ఇబ్బందులు పడక తప్పదని స్థానికులు చెబుతున్నారు. అయితే మందుబాబులు మాత్రం ఇక్కడ దుకాణం ఏర్పాటు చేస్తే బాగుంటుందని చర్చించుకుంటున్నారు. పరిసర ప్రాంతాల్లో మద్యం దొరకదని, ఇక్కడైతే నడుచుకుంటూ వెళ్లి తాగి రావచ్చంటున్నారు. ఇదే జరిగితే పరిసర ప్రాంతాల్లోని పార్కులు, క్రీడా ప్రాంగణాలు, నిర్మానుష్య ప్రదేశాలన్నీ మందుబాబులతో నిండిపోతాయని పలువురు చర్చించుకుంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఆదిలోనే అడ్డుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఇప్పటికే మూడు ప్రాంతాల్లో..

కేపీహెచ్‌బీలో మద్యం దుకాణాల వల్ల ఇప్పటికే మూడు ప్రాంతాల్లో జనం నరకం చూస్తున్నారు. పోచమ్మ టెంపుల్ పక్కన ఎల్ఐజీ గృహాలు, మూడోఫేజ్ ఎంఐజీ బ్లాక్స్, ఏడోఫేజ్ వాసులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. తాజాగా టెంపుల్ బస్టాపులో ఏర్పాటు చేస్తే పరిస్థితి ఇంకా దారుణంగా ఉంటుంది. నివాసితులు, వ్యాపారులు, ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మద్యం దుకాణం ఏర్పాటు కాకుండా చూడాల్సిన అవసరం ఉంది.

ఇంటర్నల్ పరీక్షలకు అనుమతించలేదని

ఎస్‌పీటీయూ విద్యార్థుల నిరసన

హైదరాబాద్ సిటీ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో ఇంటర్నల్ ఎగ్జామ్స్ రాసేందుకు వెళ్లిన విద్యార్థులకు చుక్కెదురైంది. అటెండెన్స్ లేదనే పేరుతో దాదాపు 90 శాతం మంది విద్యార్థులను అనుమతించలేదు. అడ్మిషన్ సమయంలో ఈ విధానంపై స్పష్టత ఇవ్వకపోవడం, గత ఏడాది వరకూ ఈ కఠిన నిబంధన లేకపోవడంతో విద్యార్థులు అయోమయానికి గురయ్యారు. ఎంసీజే ప్రథమ సంవత్సరంలో 40 మంది విద్యార్థులు ఉండగా కేవలం ముగ్గురు మాత్రమే ఇంటర్నల్స్ రాశారు. రెండో సంవత్సరంలో కొందరికి అనుమతి ఇచ్చినా, హెచ్‌ఓడీ తీరుకు నిరసనగా మిగిలిన విద్యార్థులు ఇంటర్నల్స్‌ను బాయ్‌కాట్ చేశారు. వర్కింగ్ పీపుల్స్, వర్కింగ్ జర్నలిస్టులు రోజూ క్లాసులకు హాజరు కాలేరని, వెసులుబాటు ఇవ్వాలని కోరారు. వి వాంట్ జస్టిస్.. అంటూ వర్సిటీ ఆవరణలో నినాదాలు చేశారు. ఎగ్జామ్ గది ఎదుట నిరసన తెలిపారు.



కొనసాగుతున్న నిర్మాణాలు

అక్రమ నిర్మాణాలను కూల్చివేసినా..

అధికార పార్టీ నేతల అండతో పనులు ప్రారంభం

పేట్‌బషీరాబాద్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): అనుమతుల్లేని నిర్మాణాలను అధికారులు కూల్చివేసినా.. మళ్లీ నిర్మాణలు కొనసాగుతున్నాయి. దూలపల్లి ఎన్టీఆర్ విగ్రహం నుంచి జీడిమెట్ల పారిశ్రామికవాడకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే 10 కమర్షియల్ దుకాణ సముదాయాలను నిర్మించారు. రెండు రోజుల క్రితం స్థానికుల ఫిర్యాదు మేరకు అధికారులు కూల్చివేయిస్తుండగా అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు, అతడి అనుచరులు ఎక్స్‌కవేటర్ అద్దాలను ధ్వంసం చేసి, సిబ్బందితో దురుసుగా ప్రవర్తించడంతో అక్కడి నుంచి వెనుదిరిగారు. 24 గంటలు కాకముందే అధికార పార్టీ నేతల అండతో నిర్మాణ పనులను ప్రారంభించారు. దీనిపై మునిసిపల్ కమిషనర్ వివరణ కోరదామని 'ఆంధ్రజ్యోతి' ఫోన్ చేయగా స్పందించలేదు.

సైబర్ నేరాలపై 4.8 లక్షల మందికి అవగాహన

హైదరాబాద్ సిటీ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సైబర్ జాగరూకత దివస్‌ను గురువారం నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సైబర్ క్రైం డీసీపీ బి. సాయిశ్రీ మాట్లాడుతూ సైబర్ నేరాలపై 4.8 లక్షల మందికి అవగాహన కల్పించామని తెలిపారు. 41 విద్యాసంస్థలు, 18 పార్కులు, 5 రెసిడెన్షియల్ కమ్యూనిటీలు, 4 కార్పొరేట్ సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిచామని పేర్కొన్నారు. ఎఫ్ఎం రేడియోలోనూ సైబర్ నేరాలు జరుగుతున్న తీరును వివరించి, అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించామన్నారు. మెట్రో రైల్ భాగస్వామ్యంతో ప్రయాణికులకు అవగాహన కల్పించామని డీసీపీ తెలిపారు.



తుదిమెరుగులు దిద్దుకుంటున్న హైటెక్‌సిటీ రైల్వేస్టేషన్

హైటెక్‌సిటీ, హఫీజ్‌పేట్ రైల్వేస్టేషన్లు

డిసెంబరులో ప్రయాణికులకు అందుబాటులోకి

హైదరాబాద్ సిటీ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): నగరంలో సరికొత్తగా రూపుదిద్దుకుంటున్న మరో రెండు రైల్వేస్టేషన్లను డిసెంబరులో ప్రారంభించేందుకు దక్షిణమధ్యరైల్వే అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. హైటెక్‌సిటీ, హఫీజ్‌పేట్ రైల్వేస్టేషన్లలో రూ. 55.16కోట్లతో చేపట్టిన పునరాభివృద్ధి పనులు తుదిదశకు చేరుకున్నాయి. హైటెక్‌సిటీ స్టేషన్‌లో రూ.25.95కోట్లతో చేపట్టిన రీడెవలప్‌మెంట్ పనులు 81శాతం పూర్తికాగా, హఫీజ్‌పేట్‌లో 84 శాతం పనులు పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. ఆయా స్టేషన్లలో ప్రధానంగా దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మిగిలిన పనులను నవంబరు చివరికల్లా పూర్తి చేసి డిసెంబరులో ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు అధికారులు తెలిపారు.

తెలుగు విశ్వవిద్యాలయం

సాహితీ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్ సిటీ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): తెలుగు సాహిత్యంలో ఉత్తమ రచనలను ప్రోత్సహించడానికి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రతీయేటా సాహితీ పురస్కారాలను ప్రదానం చేస్తోంది. 2024, 2025 సంవత్సరాలకు ప్రదానం చేసే పురస్కారాల ఎంపికకు పాఠకుల నుంచి సూచనలు, రచయితల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. 2021 జనవరి నుంచి 2024 డిసెంబరు మధ్యకాలంలో తొలిసారిగా ప్రచురణ పొందిన వాటిలో ఉత్తమంగా భావించిన రచనలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. రచయిత మరణించినా వారి రచనలను సూచించవచ్చన్నారు. వచన కవిత, పద్యకవిత, బాలసాహిత్యం, నవల, కథానికల సంపుటి, నాటకం/నాటికల సంపుటి, సాహిత్య విమర్శ అనువాద సాహిత్యం, వచన రచన, రచయిత్రి ఉత్తమ గ్రంథం అనే 10 ప్రక్రియల్లో అన్ని ప్రక్రియలకు గాని, కొన్నింటికి గాని తమకు నచ్చిన గ్రంథాలను పురస్కారాలకు సూచించవచ్చన్నారు. సూచనలో ప్రక్రియ పేరు, గ్రంథం పేరు, రచయిత పేరు, చిరునామా, పేజీల సంఖ్య, ప్రచురణ సంవత్సరం, ప్రచురణ కర్త పేరు పేర్కొనాలి. రచయితలు కూడా తమ గ్రంథాలను సూచించవచ్చన్నారు. కవితా సంపుటి అయితే కనీసం 60 పేజీలు, మిగతా ప్రక్రియల్లో పుటల పరిమితిలేదు. రచయితలు తమ దరఖాస్తులను రిజిస్ట్రార్, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, బాచుపల్లి ప్రాంగణం, సాయినగర్ రోడ్, మేడ్చల్, మాల్కాజిగిరి, హైదరాబాద్- 500118, చిరునామాకు ఈనెల 25వ తేదీలోగా పంపించాలని రిజిస్ట్రార్ కోరారు.

వ్యభిచార గృహంపై దాడి

- ఇద్దరు ఉగాండా యువతులను కాపాడిన పోలీసులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): వ్యభిచార గృహంపై రాచకొండ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, నాచారం పోలీసులు దాడిచేసి ఇద్దరు ఉగాండా మహిళలను కాపాడారు. కస్టమర్‌ను అదుపులోకి తీసుకున్నారు. డానియేల్ అనే వ్యక్తి నాచారం భవానీనగర్‌లో ఇల్లు అద్దెకు తీసుకుని ఉగాండాకు చెందిన ఇద్దరు యువతులతో వ్యభిచారం నిర్వహిస్తున్నాడు. లొకాంటో యాప్ ద్వారా కస్టమర్‌లను సంప్రదించిన అతడు వారికి మహిళల ఫొటోలు పంపి, ఆన్‌లైన్‌లో పేమెంట్ తీసుకొని కస్టమర్లను భవానీనగర్‌లోని వ్యభిచార గృహానికి పంపేవాడు. సమాచారం అందుకున్న పోలీసులు వ్యభిచార గృహంపై దాడి చేసి కండోమ్‌లతోపాటు, డబ్బు, ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. కస్టమర్ సంపత్‌కుమార్ మోహితేపై కేసు నమోదు చేశారు. డానియేల్ పరారీలో ఉన్నాడని తెలిపారు.

● జైహో జాతీయ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ



ఎల్బీనగర్ సూర్యోదయ కాలనీలో ఈనెల 8,9వ తేదీల్లో నిర్వహించనున్న జైహో మూడో జాతీయ సమ్మేళనం కరపత్రాన్ని గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జైహో జాతీయ అధ్యక్షుడు విజయశంకరస్వామి సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ అభిలాష్, అచల యోగిని దేరంగుల నారాయణమ్మ, శివగీత పీఠాధిపతి సోమేశ్వరస్వామితో కలిసి ఆవిష్కరించారు.

- పంజాగుట్ట, (ఆంధ్రజ్యోతి)

ట్రక్ పార్కు స్థలం వేలం వేయొద్దు

- ప్రజాప్రయోజనాలకు కేటాయించండి
- ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కృష్ణారావు వినతి

కూకట్‌పల్లి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గానికి గుండెకాయ లాంటి ట్రక్‌పార్కు స్థలం బహిరంగ వేలం ప్రక్రియను విరమించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్‌ను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఈ మేరకు ఆయన గురువారం ముఖ్యమంత్రి, కమిషనర్‌లకు వినతిపత్రాలు పంపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కోసం కూకట్‌పల్లిలోని ట్రక్‌పార్కు స్థలాన్ని వేలం వేయాలని ఆలోచిస్తున్నట్టు తనకు సమాచారం అందిందన్నారు. ఇప్పటికే కూకట్‌పల్లిలో పిల్లలు..పెద్దలు సేద తీరేందు స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. యువత కోసం క్రీడా మైదానం, పార్కు తదితర ప్రజాప్రయోజనాలకు ఈ స్థలాన్ని కేటాయించాలని లేఖలో ఎమ్మెల్యే కోరారు. అలాగే నగరానికి వచ్చే వందాలాది ట్రక్కులు నిలుపుకునేందుకు కూకట్‌పల్లి, మూసాపేట గ్రామాల పరిధిలోని సర్వే నంబర్ 121 నుంచి 141 వరకు, 146,148,155,157ల్లో సుమారు 33.23 ఎకరాల స్థలాన్ని సేకరించారని గుర్తుచేశారు. నగరం విస్తరించడంతో పార్కును పటాన్‌చెరువు అవతలికి తరలించారని, ఇప్పుడు ఆ స్థలాన్ని వేలంలో విక్రయించకుండా ప్రజాప్రయోజనాల కోసం కేటాయించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు.



ఎర్రగడ్డలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, బీఆర్ఎస్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి

జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా ఎగురవేద్దాం

కూకట్‌పల్లి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతగోపినాథ్‌ను భారీ మెజారిటీతో గెలిపించి, గులాబీ జెండాను ఎగుర వేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎర్రగడ్డలో బీఆర్ఎస్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప, గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

15న ఏటీఆర్ రెడ్డి సంఘం వనభోజనాలు



ఏటీఆర్‌రెడ్డి సంఘం వనభోజనాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఏటీఆర్ (ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ) రెడ్డి సంఘం వనభోజనాలను ఈ నెల 15న కేపీహెచ్‌బీ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు గురువారం రమ్యా గ్రౌండ్ వద్ద ఉన్న ఏటీఆర్ రెడ్డి సంఘం కార్యాలయంలో వనభోజనాల పోస్టరును ఆవిష్కరించారు. రెడ్డి బంధుమిత్రులు అంతా హాజరై కార్తీకమాస వనభోజనాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేరి సతీష్‌రెడ్డి, జీఎల్ఎన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శివారెడ్డి, ఐస్‌క్రీం వెంకట్‌రెడ్డి, నాగిరెడ్డి, గాలిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీఎస్‌ఆర్‌నగర్‌లో సువార్త మహాసభలు



సువార్త మహాసభలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ జీఎస్‌ఆర్‌నగర్‌లోని జీఎస్‌ఆర్‌నగర్‌లో గ్లోబల్ పెయిత్ మినిస్ట్రీస్, షమ్మా పెయిత్ చర్చిలో గురువారం సువార్త మహాసభలు నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 20ఏళ్లుగా పద్మమ్మ విజయవంతంగా సువార్త సభలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్స్ పద్మమ్మ, సత్యరాజు, శామ్యూల్, నాగభూషణం, దేవదాస్, సూర్యప్రకాశ్, సతీష్‌కుమార్, ఫిలప్, జీవరత్నం, జయరాజు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో 'సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ డ్రైవ్'

ఆన్‌లైన్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన కేపీహెచ్‌బీ పోలీసులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): మెగా సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ డ్రైవ్‌లో భాగంగా కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ అధికారులు గురువారం జేఎన్‌టీయూలో సైబర్ జాగృత్ దివస్‌'ను నిర్వహించారు. సైబర్ నేరాలకు సంబంధించిన సవాళ్ల గురించి, ఆన్‌లైన్‌లో జరుగుతున్న సైబర్ నేరాల గురించి పోలీసు ఉన్నతాధికారులు ప్రజెంటేషన్ ద్వారా వర్సిటీలోని వివిధ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన విద్యార్థులకు తెలియజేశారు. ట్రేడింగ్ మోసాలు, అధిక రాబడినిచ్చే వ్యాపార పెట్టుబడులు వంటి మోసాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ మోసం జరిగినప్పుడు, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్- 1930కి ఎలా ఫిర్యాదు చేయాలో వివరించారు. సైబర్ నేరాలు జరిగిన మొదటి గంటలోనే ఫిర్యాదు చేస్తే సత్వర పరిష్కారానికి దాదాపు 80 శాతం అవకాశం ఉంటుందన్నారు. సైబర్ నేరాలను నివారించడంలో, ప్రజలకు మరింత అవగాహన కల్పించడంలో సహాయపడాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, సబ్-ఇన్‌స్పెక్టర్లు శ్రీలత, సందీప్, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మాదాపూర్ డీసీపీ రితిరాజ్



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ వెంకట సుబ్బారావు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

డీసీపీ రితిరాజ్

రాయదుర్గం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మాదాపూర్ డీసీపీ రితిరాజ్ సూచించారు. సైబర్ జాగరూక్త దివస్‌లో భాగంగా గురువారం గౌలిదొడ్డిలోని గురుకుల పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాదాపూర్ డీసీపీ రితిరాజ్ హాజరై మాట్లాడారు. రోజురోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్నాయన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే లింకులను ఓపెన్ చేయొద్దని సూచించారు. ప్రస్తుతం టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందుతుందో.. నేరగాళ్లు అదే క్రమంలో దోచుకుంటున్నారన్నారు. ఎవరైనా సైబర్ మోసానికి గురయితే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, గురుకుల కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

హైటెక్‌సిటీ: సైబర్ నేరగాళ్ల పట్ల అందరూ జాగ్రత్తగా ఉండాలని మాదాపూర్ ఏసీపీ శ్రీధర్ ప్రజలకు సూచించారు. సైబర్ జాగరూక్త దివస్‌లో భాగంగా గురువారం మాదాపూర్‌లోని దుర్గంచెరువు వాకింగ్ ఏరియా, హైటెక్స్, చైతన్య ఐటీ ఉమెన్స్ క్యాంపస్, డబ్ల్యూ2 గ్లోబల్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ తదితర ఆరు ప్రాంతాల్లో సైబర్ నేరాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఆన్‌లైన్ ద్వారా పంపే ప్రకటనలు నమ్మకూడదని ఏసీపీ శ్రీధర్ అన్నారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్, డీఐ విజయ్‌నాయక్, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

హైదర్‌నగర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): జాగారుక్త దివస్ కార్యక్రమంలో భాగంగా గురువారం సైబర్ మోసాలపై కూకట్‌పల్లిలోని అవినాష్ కళాశాలలో కూకట్‌పల్లి పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్ వెంకట సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి ఆధునిక యుగంలో రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సెల్‌ఫోన్లు వినియోగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, తెలియని వ్యక్తుల నుంచి ఫోన్‌కాల్స్, వాట్సాప్‌కాల్స్, లింక్స్ ఓపెన్ చేయొద్దని సూచించారు.

● గుంతలపై బీజేపీ నిరసన



కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లోని గుంతలను పూడ్చడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ గురువారం బీజేపీ బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు నిరసన తెలిపారు.

- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి)

రేషన్ షాపు నిర్వాహకుడిపై కేసు: ఎస్ఎస్ఓ

కూకట్‌పల్లి, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్‌లోని ఓ రేషన్‌దుకాణంలో 24 కిలోల బియ్యానికి బదుల 22 కిలోలు మాత్రమే ఇస్తున్నారని కాలనీవాసులు సామాజిక మాధ్యమంలో తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ విషయాన్ని పలువురు సివిల్ సప్లై అధికారుల దృష్టికి తతీసుకెళ్లగా వారు వెంటనే స్పందించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సదరు రేషన్ దుకాణం(ఎఫ్‌పీఎస్ నంబర్ 338409)పై గురువారం దాడి చేశారు. రేషన్ దుకాణంలో విచారణ చేసిన అనంతరం షాపు నిర్వాహకుడిపై 6ఏ కేసు నమోదు చేశారని బాలానగర్ ఎస్ఎస్ఓ కల్యాణ్ తెలిపారు. పూర్తి నివేదికను సివిల్ సప్లై ఉన్నతాధికారులకు పంపిస్తున్నామన్నారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు నడుచుకుంటామని తెలిపారు.

వృద్ధుడిని ఢీకొన్న ఆటో

హైదర్‌నగర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): రోడ్డు దాటుతున్న వృద్ధుడిని ఆటో ఢీకొట్టింది. ఈ సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట మోవ్వానెక్స్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండే వేంపల్లి దిలీప్‌కుమార్ రిటైర్డ్ ఉద్యోగి. కాగా వైద్యం కోసం నిజాంపేటలోని ఓ ఆస్పత్రికి వెళ్లిన అతను ఇంటికి వచ్చేందుకు రోడ్డు దాటుతున్నాడు. ఈ క్రమంలో వేగంగా వచ్చిన ఆటో ఆయనను ఢీ కొట్టింది. ప్రమాదంలో ఆయన తలకు గాయమై తీవ్ర రక్తస్రావం కావడంతో పక్కనే ఉన్న ఆస్పత్రికి తరలించారు. ఆయన తలకు గాయం కావడంతో పాటు రెండు పక్కటెముకలు విరిగిపోయాయని, ప్రస్తుతం దిలీప్ అపస్మారక స్థితిలో ఉన్నాడని వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఆయన కుమారుడు సాయికృష్ణ ఆస్పత్రికి చేరుకుని వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం సాయికృష్ణ ఆటో డ్రైవర్‌పై కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

యువతిపై గుర్తుతెలియని వ్యక్తి దాడి

- కేపీహెచ్‌బీ పీఎస్‌లో కేసు నమోదు



గాయపడిన అఖిల

హైదర్‌నగర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): బస్ దిగి హాస్టల్‌కు వెళ్తున్న యువతిపై గుర్తు తెలియని ఓ వ్యక్తి విచక్షణారాహితంగా దాడిచేసి ఆమె చేతిలోని బ్యాగ్ లాక్కుని పరారయ్యాడు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా కల్లూరుకు చెందిన అఖిల ఓ ప్రైవేట్ బ్యాంకులో పనిచేస్తూ కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నంబర్-5 లోని హాస్టల్‌లో ఉంటుంది. ఇటీవల సొంతూరు కల్లూరుకు వెళ్లిన అఖిల గురువారం వేకువజామున 4.30గంటలకు జేఎన్‌టీయూ వద్ద బస్ దిగి నడుచుకుంటూ హాస్టల్‌కు వస్తుంది. ఈ క్రమంలో ఆమెను అనుసరిస్తూ వచ్చిన యువకుడు ఆమెపై దాడికి దిగి పిడిగుద్దులతో విరుచుకుపడ్డాడు. అనంతరం ఆమె చేతిలోని సంచి లాక్కుని పరారయ్యాడు. ఈ ఘటనలో అఖిలకు కంటి వద్ద, మెడపై తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే బాధితురాలు కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అఖిల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- కార్పొరేటర్ మహేందర్



చైతన్య బస్తీలో రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మహేందర్

కూకట్‌పల్లి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అధికారులకు సూచించారు. చైతన్యబస్తీలో జరుగుతున్న రోడ్డు పనులను గురువారం స్థానిక నాయకులతో కలసి పరిశీలించారు. రోడ్డు పనులతో పాటు కాలనీలోని మిగిలిన అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని కార్పొరేటర్ అన్నారు. అనంతరం కాలనీలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు శ్రీనివాస్, రవిగౌడ్, రవి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణానికి సాయం చేయండి

- డీపీఆర్‌తో సింగరేణి కాలరీస్ సీఎండీకి లేఖ రాసిన ప్రిన్సిపాల్

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సీఎస్ఆర్ కింద పక్కా భవనం నిర్మాణం కోసం సహకారం అందించాలని సింగరేణి కాలరీస్ సీఎండీని ప్రిన్సిపాల్ వెంకటయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డీపీఆర్‌తో గురువారం సింగరేణి కాలరీస్ సీఎండీకి లేఖ రాసినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. ఆర్ అండ్ బీ పాత భవనంలో కూకట్‌పల్లి కొత్త ప్రభుత్వ జూనియర్ కళాశాల 2001లో ప్రారంభమైందని, ప్రస్తుతం తరగతి గదులు శిథిలావస్థకు చేరాయని లేఖలో పేర్కొన్నారు. ఇదే ప్రాంగణంలో ఉదయం ఇంటర్, మధ్యాహ్నం డిగ్రీ కళాశాల నడుస్తోందని, జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో 1,400 మంది చదువుకుంటున్నారని ఆయన తెలిపారు. సింగరేణి కాలరీస్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జీ ప్లస్ 2 అంతస్తులతో ఒక్కో ఫ్లోర్‌లో 6 గదులతో 18 గదులు నిర్మిస్తే బాగుంటుందని లేఖలో ప్రిన్సిపాల్ వివరించారు. ఆర్ అండ్ బీ డివిజన్ ఈఈ ఇచ్చిన డీపీఆర్ (డిటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్) ప్రకారం జీ ప్లస్ 2 భవన నిర్మాణానికి రూ.7 కోట్లు వ్యయం అవుతుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును పరిగణలోకి తీసుకొని కళాశాల భవన నిర్మాణానికి ముందుకు వస్తారని ఆశిస్తున్నట్లు సీఎండీకి రాసిన లేఖలో ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | హరిబాబు : 99854 11086

ఇంటర్నల్ పరీక్షలకు అనుమతించలేదని
ఎస్‌పీటీయూ విద్యార్థుల నిరసన

హైదరాబాద్ సిటీ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో ఇంటర్నల్ ఎగ్జామ్స్ రాసేందుకు వెళ్లిన విద్యార్థులకు చుక్కెదురైంది. అటెండెన్స్ లేదనే పేరుతో దాదాపు 90 శాతం మంది విద్యార్థులను అనుమతించలేదు. ఎంసీజే ప్రథమ సంవత్సరంలో 40 మంది విద్యార్థులు ఉండగా కేవలం ముగ్గురు మాత్రమే ఇంటర్నల్స్ రాశారు. రెండో సంవత్సరంలో కొందరికి అనుమతి ఇచ్చినా, హెచ్‌ఓడీ తీరుకు నిరసనగా మిగిలిన విద్యార్థులు ఇంటర్నల్స్‌ను బాయ్‌కాట్ చేశారు. వర్కింగ్ పీపుల్స్ వర్కింగ్ జర్నలిస్టులు రోజూ క్లాసులకు హాజరు కాలేరని, వెసులుబాటు ఇవ్వాలని కోరారు. వి వాంట్ జస్టిస్.. అంటూ వర్సిటీ ఆవరణలో నినాదాలు చేశారు. ఎగ్జామ్ గది ఎదుట నిరసన తెలిపారు.


కొనసాగుతున్న నిర్మాణాలు

అక్రమ నిర్మాణాలను కూల్చివేసినా..
అధికార పార్టీ నేతల అండతో పనులు ప్రారంభం

పేట్‌బషీరాబాద్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): అనుమతుల్లేని నిర్మాణాలను అధికారులు కూల్చివేసినా.. మళ్లీ నిర్మాణలు కొనసాగుతున్నాయి. దూలపల్లి ఎన్టీఆర్ విగ్రహం నుంచి జీడిమెట్ల పారిశ్రామికవాడకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే 10 కమర్షియల్ దుకాణ సముదాయాలను నిర్మించారు. రెండు రోజుల క్రితం స్థానికుల ఫిర్యాదు మేరకు అధికారులు కూల్చివేయిస్తుండగా అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు, అతడి అనుచరులు ఎక్స్‌కవేటర్ అద్దాలను ధ్వంసం చేసి, సిబ్బందితో దురుసుగా ప్రవర్తించడంతో అక్కడి నుంచి వెనుదిరిగారు. 24 గంటలు కాకముందే అధికార పార్టీ నేతల అండతో నిర్మాణ పనులను ప్రారంభించారు. దీనిపై మునిసిపల్ కమిషనర్ వివరణ కోరదామని 'ఆంధ్రజ్యోతి' ఫోన్ చేయగా స్పందించలేదు.

సైబర్ నేరాలపై 4.8 లక్షల మందికి అవగాహన

హైదరాబాద్ సిటీ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సైబర్ జాగరూకత దివస్‌ను గురువారం నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సైబర్ క్రైం డీసీపీ బి. సాయిశ్రీ మాట్లాడుతూ సైబర్ నేరాలపై 4.8 లక్షల మందికి అవగాహన కల్పించామని తెలిపారు. 41 విద్యాసంస్థలు, 18 పార్కులు, 5 రెసిడెన్షియల్ కమ్యూనిటీలు, 4 కార్పొరేట్ సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిచామని పేర్కొన్నారు. ఎఫ్ఎం రేడియోలోనూ సైబర్ నేరాలు జరుగుతున్న తీరును వివరించి, అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించామన్నారు. మెట్రో రైల్ భాగస్వామ్యంతో ప్రయాణికులకు అవగాహన కల్పించామని డీసీపీ తెలిపారు.


తుదిమెరుగులు దిద్దుకుంటున్న హైటెక్‌సిటీ రైల్వేస్టేషన్

హైటెక్‌సిటీ, హఫీజ్‌పేట్ రైల్వేస్టేషన్లు
డిసెంబరులో ప్రయాణికులకు అందుబాటులోకి

హైదరాబాద్ సిటీ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): నగరంలో సరికొత్తగా రూపుదిద్దుకుంటున్న మరో రెండు రైల్వేస్టేషన్లను డిసెంబరులో ప్రారంభించేందుకు దక్షిణమధ్యరైల్వే అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. హైటెక్‌సిటీ, హఫీజ్‌పేట్ రైల్వేస్టేషన్లలో రూ. 55.16కోట్లతో చేపట్టిన పునరాభివృద్ధి పనులు తుదిదశకు చేరుకున్నాయి. హైటెక్‌సిటీ స్టేషన్‌లో రూ.25.95కోట్లతో చేపట్టిన రీడెవలప్‌మెంట్ పనులు 81శాతం పూర్తికాగా, హఫీజ్‌పేట్‌లో 84 శాతం పనులు పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. ఆయా స్టేషన్లలో ప్రధానంగా దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మిగిలిన పనులను నవంబరు చివరికల్లా పూర్తి చేసి డిసెంబరులో ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు అధికారులు తెలిపారు.

తెలుగు విశ్వవిద్యాలయం
సాహితీ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్ సిటీ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): తెలుగు సాహిత్యంలో ఉత్తమ రచనలను ప్రోత్సహించడానికి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రతీయేటా సాహితీ పురస్కారాలను ప్రదానం చేస్తోంది. 2024, 2025 సంవత్సరాలకు ప్రదానం చేసే పురస్కారాల ఎంపికకు పాఠకుల నుంచి సూచనలు, రచయితల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. 2021 జనవరి నుంచి 2024 డిసెంబరు మధ్యకాలంలో తొలిసారిగా ప్రచురణ పొందిన వాటిలో ఉత్తమంగా భావించిన రచనలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. రచయిత మరణించినా వారి రచనలను సూచించవచ్చన్నారు. వచన కవిత, పద్యకవిత, బాలసాహిత్యం, నవల, కథానికల సంపుటి, నాటకం/నాటికల సంపుటి, సాహిత్య విమర్శ, అనువాద సాహిత్యం, వచన రచన, రచయిత్రి ఉత్తమ గ్రంథం అనే 10 ప్రక్రియల్లో అన్ని ప్రక్రియలకు గాని, కొన్నింటికి గాని తమకు నచ్చిన గ్రంథాలను పురస్కారాలకు సూచించవచ్చన్నారు. సూచనలో ప్రక్రియ పేరు, గ్రంథం పేరు, రచయిత పేరు, చిరునామా, పేజీల సంఖ్య, ప్రచురణ సంవత్సరం, ప్రచురణ కర్త పేరు పేర్కొనాలి. రచయితలు కూడా తమ గ్రంథాలను సూచించవచ్చన్నారు. కవితా సంపుటి అయితే కనీసం 60 పేజీలు, మిగతా ప్రక్రియల్లో పుటల పరిమితిలేదు. రచయితలు తమ దరఖాస్తులను రిజిస్ట్రార్, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, బాచుపల్లి ప్రాంగణం, సాయి నగర్ రోడ్, మేడ్చల్, మాల్కాజిగిరి, హైదరాబాద్- 500118, చిరునామాకు ఈనెల 25వ తేదీలోగా పంపించాలని రిజిస్ట్రార్ కోరారు.

వ్యభిచార గృహంపై దాడి

● ఇద్దరు ఉగాండా యువతులను కాపాడిన పోలీసులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): వ్యభిచార గృహంపై రాచకొండ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, నాచారం పోలీసులు దాడిచేసి ఇద్దరు ఉగాండా మహిళలను కాపాడారు. కస్టమర్‌ను అదుపులోకి తీసుకున్నారు. డానియేల్ అనే వ్యక్తి నాచారం భవానీనగర్‌లో ఇల్లు అద్దెకు తీసుకుని ఉగాండాకు చెందిన ఇద్దరు యువతులతో వ్యభిచారం నిర్వహిస్తున్నాడు. లొకాంటో యాప్ ద్వారా కస్టమర్‌లను సంప్రదించిన అతడు వారికి మహిళల ఫొటోలు పంపి, ఆన్‌లైన్‌లో పేమెంట్ తీసుకొని కస్టమర్లను భవానీనగర్‌లోని వ్యభిచార గృహానికి పంపేవాడు. సమాచారం అందుకున్న పోలీసులు వ్యభిచార గృహంపై దాడి చేసి కండోమ్‌లతోపాటు, డబ్బు, ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. కస్టమర్ సంపత్‌కుమార్ మోహితేపై కేసు నమోదు చేశారు. డానియేల్ పరారీలో ఉన్నాడని తెలిపారు.

● జైహో జాతీయ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ



ఎల్బీనగర్ సూర్యోదయ కాలనీలో ఈనెల 8,9వ తేదీల్లో నిర్వహించనున్న జైహో మూడో జాతీయ సమ్మేళనం కరపత్రాన్ని గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జైహో జాతీయ అధ్యక్షుడు విజయశంకరస్వామి సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి ముస్తాఖ్ అహ్మద్ అభిలాష్, అచల యోగిని డేరంగుల నారాయణమ్మ, శివగీత పీఠాధిపతి సోమేశ్వరస్వామితో కలిసి ఆవిష్కరించారు.

- పంజాగుట్ట, (ఆంధ్రజ్యోతి)

ప్రయాణికులకు పార్కింగ్ కష్టాలు..!

● లింగంపల్లి రైల్వేస్టేషన్‌కు పెరిగిన రద్దీ
● పార్కింగ్ లేమితో రోడ్లపైనే వాహనాలు నిలిపివేత
● పట్టించుకోని రైల్వే అధికారులు
● ఇబ్బందులు పడుతున్న ప్రజలు



లింగంపల్లి రైల్వేస్టేషన్


పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో అడ్డదిడ్డంగా పార్కు చేసిన వాహనాలు

గచ్చిబౌలి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): లింగంపల్లి రైల్వేస్టేషన్‌లో కొంతకాలంగా పార్కింగ్ సమస్యతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ఆగాల్సిన రైళ్లు కొన్ని లింగంపల్లి రైల్వేస్టేషన్‌కు మార్చారు. దీంతో లింగంపల్లి రైల్వేస్టేషన్‌కు ప్రయాణికుల సంఖ్య పెరిగింది. ఇక్కడి ప్రాంత వాసులకు ఇదొక శుభవార్తగా చెప్పొచ్చు. కానీ అదే సమయంలో పార్కింగ్ సమస్య ప్రయాణికులను ఇబ్బంది పెడుతుంది. సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఆదాయం వస్తున్నా...

లింగంపల్లి రైల్వేస్టేషన్‌కు ఇరువైపులా పార్కింగ్ సదుపాయం ఉంది. కొన్నేళ్ల క్రితం ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలే నేటికీ కొనసాగుతున్నాయి. రోజురోజుకు లింగంపల్లి రైల్వేస్టేషన్‌కు రద్దీ పెరగడంతో రైల్వేస్టేషన్‌కు వచ్చే ఆదాయం పెరిగింది. కానీ పార్కింగ్ స్థలం సరిపోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోజుకు రూ.10లక్షల నుంచి 15లక్షల ఆదాయం వస్తుందని రైల్వే అధికారులు చెబుతున్నారు. ఆదాయం వస్తున్నప్పటికీ ప్రయాణికులకు పార్కింగ్ సదుపాయం కల్పించడంలో మాత్రం అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. తాజాగా ఈ నెల 1 నుంచి లింగంపల్లి రైల్వేస్టేషన్ మీదుగా దూర ప్రాంతాలకు వెళ్లే రైళ్ల సంఖ్యను పెంచడంతో మరింత రద్దీ ఏర్పడింది. ఈ విషయాన్ని అధికారులు కూడా అంగీకరిస్తున్నారు. ప్లాట్‌ఫాం నంబర్ -1 వైపు పార్కింగ్ స్థలం పెంచడానికి అవకాశం ఉన్నా.. అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. దీనిపై పలుమార్లు స్థానికులు, ప్రయాణికులు రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందన లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పార్కింగ్ సదుపాయాన్ని మెరుగు పరచాలని పలువురు కోరుతున్నారు.

తప్పిన దూరాభారం

గతంలో లింగంపల్లి, పటాన్‌చెరు, రామచంద్రపురం, తెల్లాపూర్, శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు సికింద్రాబాద్, హైదరాబాద్ రైల్వేస్టేషన్ల వరకు వెళ్లే వారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లను లింగంపల్లి రైల్వేస్టేషన్‌లో ఆపడంతో ఈ ప్రాంతం ప్రయాణికులకు దూరభారం తప్పింది.

అధికారులు స్పందించాలి



లింగంపల్లి రైల్వేస్టేషన్‌లో పార్కింగ్ సదుపాయం సమస్యను సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు పలుమార్లు వినతి పత్రం ఇచ్చాం. ఇటీవల సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ దృష్టికి కూడా తీసుకువెళ్లాం. ప్లాట్‌ఫాం-1 వైపు పార్కింగ్ పెంచుకునే అవకాశం ఉంది. రైల్వేశాఖకు చెందిన ప్రహరీ గోడ కూల్చి గేటు పెడితే సమస్య పరిష్కారం అవుతుంది. అదేవిధంగా ప్లాట్‌ఫాం 6 వైపు ఖాళీ స్థలం ఉంది. దానిని కూడా పార్కింగ్‌కు కేటాయిస్తే ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. అధికారులు స్పందించి పార్కింగ్ సమస్యను పరిష్కరించాలి.

- రామస్వామియాదవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్

ఉన్నతాధికారుల దృష్టిలో ఉంది

లింగంపల్లి రైల్వేస్టేషన్‌కు ఇరువైపుల ఉన్న పార్కింగ్ సదుపాయం విషయం ఉన్నతాధికారుల దృష్టిలో ఉంది. త్వరలోనే కార్యరూపం దాల్చేలా మరోసారి అధికారుల దృష్టికి తీసుకువెళ్తాను. వీలైనంత త్వరలో పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తాను.

- రాజు, స్టేషన్ మాస్టర్, లింగంపల్లి


సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మాదాపూర్ డీసీపీ రితిరాజ్


మాట్లాడుతున్న మాదాపూర్ ఏసీపీ శ్రీధర్

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● మాదాపూర్ డీసీపీ రితిరాజ్

రాయదుర్గం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మాదాపూర్ డీసీపీ రితిరాజ్ సూచించారు. సైబర్ జాగరూక్త దివస్‌లో భాగంగా గురువారం గౌలిదొడ్డిలోని గురుకుల పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాదాపూర్ డీసీపీ రితిరాజ్ హాజరై మాట్లాడారు. రోజురోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్నాయన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే లింకులను ఓపెన్ చేయొద్దని సూచించారు. ప్రస్తుతం టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందుతుందో.. నేరగాళ్లు అదే క్రమంలో దోచుకుంటున్నారన్నారు. ఎవరైనా సైబర్ మోసానికి గురయితే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, గురుకుల కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

హైటెక్‌సిటీ: సైబర్ నేరగాళ్ల పట్ల అందరూ జాగ్రత్తగా ఉండాలని మాదాపూర్ ఏసీపీ శ్రీధర్ ప్రజలకు సూచించారు. సైబర్ జాగరూక్త దివస్‌లో భాగంగా గురువారం మాదాపూర్‌లోని దుర్గంచెరువు వాకింగ్ ఏరియా, హైటెక్స్, చైతన్య ఐటీ ఉమెన్స్ క్యాంపస్, డబ్ల్యూ2 గ్లోబల్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ తదితర ఆరు ప్రాంతాల్లో సైబర్ నేరాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఆన్‌లైన్ ద్వారా పంపే ప్రకటనలు నమ్మకూడదని ఏసీపీ శ్రీధర్ అన్నారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్, డీఐ విజయ్‌నాయక్, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

● జిల్లా ఆస్పత్రికి కుర్చీల వితరణ



కొండాపూర్ జిల్లా ఆస్పత్రికి కాంగ్రెస్ డివిజన్ నాయకుడు బలరాంయాదవ్ 50కుర్చీలను ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణకు అందజేశారు. కార్యక్రమంలో స్థానికులు నాగరాజు, రమేష్, కృష్ణయాదవ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

- గచ్చిబౌలి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి)


సువార్త మహాసభలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

జీఎస్‌ఆర్‌నగర్‌లో సువార్త మహాసభలు

హైదర్‌నగర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ జీఎస్ఆర్‌నగర్‌లోని జీఎస్ఆర్‌నగర్‌లో గ్లోబల్ పెయిత్ మినిస్ట్రీస్, షమ్మా పెయిత్ చర్చిలో గురువారం సువార్త మహాసభలు నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 20ఏళ్లుగా పద్మమ్మ విజయవంతంగా సువార్త సభలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్స్ పద్మమ్మ, సత్యరాజు, శామ్యూల్, నాగభూషణం, దేవదాస్, సూర్యప్రకాశ్, సతీష్‌కుమార్, ఫిలప్, జీవరత్నం, జయరాజు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


సీఆర్ పాలీక్లినిక్‌ను సందర్శించిన అంతర్జాతీయ రొటేరియన్ల బృందం

సీఆర్ పాలీక్లినిక్‌ను సందర్శించిన రొటేరియన్లు

మియాపూర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఫర్ ప్రోగ్రెస్ ఆధ్వర్యంలో నడుస్తున్న కొండాపూర్‌లోని సీఆర్ పాలీ క్లినిక్ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను అంతర్జాతీయ రొటేరియన్ల బృందం గురువారం సందర్శించింది. రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డెక్కన్‌కు చెందిన డా.జయంత్ ఆధ్వర్యంలో మెక్సికో, జర్మనీ, స్విట్జర్లాండ్, హంగేరిల నుంచి వచ్చిన రొటేరియన్లు నెస్టార్ డేవిడ్, పెన్‌లి పుప, నోర్‌బర్ట్ వూల్ఫ్, ముంబయికి చెందిన హర్షరామ్‌సింగ్‌లు డయాగ్నోస్టిక్ సెంటర్‌ను పరిశీలించారు. సీఆర్ ఫౌండేషన్ పాలీ క్లినిక్ డైరెక్టర్ డా.రజని, సలహా బోర్డు సభ్యుడు డా.రంగారెడ్డిలు రోటరీలకు స్వాగతం పలికి సీఆర్ ఫౌండేషన్ లక్ష్యం, క్లినిక్‌లో అందించే సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాలీక్లినిక్ సీఓఓ విజయలక్ష్మి, సభ్యుడు శ్రీనివాసరావు, వృద్ధాశ్రమ కోశాధికారి చెన్నకేశవరావు, ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

● అభినందన



ఓల్డులింగంపల్లిలో విద్యుత్‌శాఖ నిర్వహించిన ప్రజాబాటలో విద్యుత్ స్తంభాల మార్పు, ఏబీ కేబుళ్లు, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు మూడు రోజుల్లో ఆ పనులను పూర్తి చేశామని గచ్చిబౌలి ఏడీఈ శివ కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఏడీఈ, సిబ్బందిని స్థానికులు సత్కరించి అభినందనలు తెలిపారు.

- హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి

ఘనంగా అయ్యప్ప పడిపూజ


అయ్యప్పస్వామి పడిపూజలో పాల్గొన్న బీజేపీ నేత రవికుమార్

గచ్చిబౌలి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ శ్రీరాంనగర్‌లోని రామాలయంలో అయ్యప్ప స్వామి మహాపడిపూజ శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అయ్యప్పస్వాముల భజన పాటలతో ఆలయం మార్మోగింది. కార్యక్రమానికి శేరిలింగంపల్లి బీజేపీ అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్వామి వారి దీవెనలు ప్రజలపై ఉండాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

కొనసాగుతున్న లక్ష దీపోత్సవం

చందానగర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో లక్ష దీపోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు లక్ష్మీగణపతి స్వామికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, హోమాలు చేశారు. సాయంత్రం దీపాలను భక్తులు వెలిగించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ రమణమూర్తి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రేషన్ షాపు నిర్వాహకుడిపై కేసు

కూకట్‌పల్లి, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్‌లోని ఓ రేషన్‌దుకాణంలో 24 కిలోల బియ్యానికి బదుల 22 కిలోలు మాత్రమే ఇస్తున్నారని కాలనీవాసులు సామాజిక మాధ్యమంలో తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ విషయాన్ని పలువురు సివిల్ సప్లై అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సదరు రేషన్ దుకాణం(ఎఫ్‌పీఎస్ నంబర్ 338409)పై గురువారం దాడి చేశారు. రేషన్ దుకాణంలో విచారణ చేసిన అనంతరం షాపు నిర్వాహకుడిపై 6ఏ కేసు నమోదు చేశారని బాలానగర్ ఎస్ఎస్ఓ కల్యాణ్ తెలిపారు. పూర్తి నివేదికను సివిల్ సప్లై ఉన్నతాధికారులకు పంపిస్తున్నామన్నారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు నడుచుకుంటామని తెలిపారు.

యువతిపై గుర్తుతెలియని వ్యక్తి దాడి

● కేపీహెచ్‌బీ పీఎస్‌లో కేసు నమోదు


గాయపడిన అఖిల

హైదర్‌నగర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): బస్ దిగి హాస్టల్‌కు వెళ్తున్న యువతిపై గుర్తు తెలియని ఓ వ్యక్తి విచక్షణారాహితంగా దాడిచేసి ఆమె చేతిలోని బ్యాగ్ లాక్కుని పరారయ్యాడు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా కల్లూరుకు చెందిన అఖిల ఓ ప్రైవేట్ బ్యాంకులో పనిచేస్తూ కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నంబర్-5లోని హాస్టల్‌లో ఉంటుంది. ఇటీవల సొంతూరు కల్లూరుకు వెళ్లిన అఖిల గురువారం వేకువజామున 4.30గంటలకు జేఎన్‌టీయూ వద్ద బస్ దిగి నడుచుకుంటూ హాస్టల్‌కు వస్తుంది. ఈ క్రమంలో ఆమెను అనుసరిస్తూ వచ్చిన యువకుడు ఆమెపై దాడికి దిగి పిడిగుద్దులతో విరుచుకుపడ్డాడు. అనంతరం ఆమె చేతిలోని సంచి లాక్కుని పరారయ్యాడు. ఈ ఘటనలో అఖిలకు కంటి వద్ద, మెడపై తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే బాధితురాలు కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అఖిల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వృద్ధుడిని ఢీకొన్న ఆటో

హైదర్‌నగర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): రోడ్డు దాటుతున్న వృద్ధుడిని ఆటో ఢీకొట్టింది. ఈ సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట మోవ్వా నెక్స్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండే వేంపల్లి దిలీప్‌కుమార్ రిటైర్డ్ ఉద్యోగి. కాగా వైద్యం కోసం నిజాంపేటలోని ఓ ఆస్పత్రికి వెళ్లిన అతను ఇంటికి వచ్చేందుకు రోడ్డు దాటుతున్నాడు. ఈ క్రమంలో వేగంగా వచ్చిన ఆటో ఆయనను ఢీ కొట్టింది. ప్రమాదంలో ఆయన తలకు గాయమై తీవ్ర రక్తస్రావం కావడంతో పక్కనే ఉన్న ఆస్పత్రికి తరలించారు. ఆయన తలకు గాయం కావడంతో పాటు రెండు పక్కటెముకలు విరిగిపోయాయని, ప్రస్తుతం దిలీప్ ఆపస్మారక స్థితిలో ఉన్నాడని వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఆయన కుమారుడు సాయికృష్ణ ఆస్పత్రికి చేరుకుని వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం సాయికృష్ణ ఆటో డ్రైవర్‌పై కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

ట్రక్ పార్కు స్థలం వేలం వేయొద్దు

● ప్రజాప్రయోజనాలకు కేటాయించండి
● సీఎంకు ఎమ్మెల్యే కృష్ణారావు వినతి

కూకట్‌పల్లి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గానికి గుండెకాయ లాంటి ట్రక్‌పార్కు స్థలం బహిరంగ వేలం ప్రక్రియను విరమించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్‌ను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఈ మేరకు ఆయన గురువారం ముఖ్యమంత్రి, కమిషనర్‌లకు వినతిపత్రాలు పంపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కోసం కూకట్‌పల్లిలోని ట్రక్‌పార్కు స్థలాన్ని వేలం వేయాలని ఆలోచిస్తున్నట్టు తనకు సమాచారం అందిందన్నారు. ఇప్పటికే కూకట్‌పల్లిలో పిల్లలు..పెద్దలు సేద తీరేందు స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. యువత కోసం క్రీడా మైదానం, పార్కు తదితర ప్రజాప్రయోజనాలకు ఈ స్థలాన్ని కేటాయించాలని లేఖలో ఎమ్మెల్యే కోరారు. అలాగే నగరానికి వచ్చే వందాలాది ట్రక్కులు నిలుపుకునేందుకు కూకట్‌పల్లి, మూసాపేట గ్రామాల పరిధిలోని సర్వే నంబర్ 121 నుంచి 141 వరకు, 146,148,155,157ల్లో సుమారు 33.23 ఎకరాల స్థలాన్ని సేకరించారని గుర్తుచేశారు. నగరం విస్తరించడంతో పార్కును పటాన్‌చెరువు అవతలికి తరలించారని, ఇప్పుడు ఆ స్థలాన్ని వేలంలో విక్రయించకుండా ప్రజాప్రయోజనాల కోసం కేటాయించాలని ఎమ్మెల్యే కృష్ణారావు కోరారు.

● జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతను గెలిపించాలని కోరుతూ ఎర్రగడ్డ డివిజన్‌లో గురువారం ఎమ్మెల్యే కృష్ణారావు పార్టీ నాయకుడు లక్ష్మారెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు.

శ్రద్ధాంజలి



మా ఇంటి దైవం కీ॥శే॥ డా॥ పట్లోళ్ల చెన్నారెడ్డి గారు
అకాల మరణం మాకందరికి తీరని లోటు.మీరు భౌతికంగా
మా మధ్య లేరన్న నిజాన్ని నమ్మలేకపోతున్నాము.
మీరు జీవితంలో పాటించిన నైతిక విలువలు
సదా మాకు అనుసరణీయం. సత్కర్మలు ఆచరించిన మీకు
ఆ భగవంతుని సన్నిధిలో స్వర్గ ప్రాప్తినొందాలని ఇక అనుక్షణం
మీ తలపులతోనే మా జీవనం. బాధాతప్త హృదయాలతో...
కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

కీ॥శే॥ డాక్టర్ పట్లోళ్ల చెన్నారెడ్డి గారు
జననం: 16.05.1951 - మరణం: 27.10.2025
అర్చన హాస్పిటల్స్, చైర్మన్ మదీనాగూడ, చందానగర్

ARCHANA HOSPITAL | WOMB Fertility & Maternity Centre

కార్యస్థలం: తేది:07.11.2025 శుక్రవారం రోజున తెలంగాణ కాంట్రాక్టర్స్ కల్చరల్ క్లబ్, కొండాపూర్, సెంట్రల్ పార్క్, శేరిలింగంపల్లి నందు జరుపబడును.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | హరిబాబు : 99854 11086

ఇంటర్నల్ పరీక్షలకు అనుమతించలేదని

ఎస్పీటీయూ విద్యార్థుల నిరసన

హైదరాబాద్ సిటీ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో ఇంటర్నల్ ఎగ్జామ్స్ రాసేందుకు వెళ్లిన విద్యార్థులకు చుక్కెదురైంది. అటెండెన్స్ లేదనే పేరుతో దాదాపు 90 శాతం మంది విద్యార్థులను అనుమతించలేదు. అడ్మిషన్ సమయంలో ఈ విధానంపై స్పష్టత ఇవ్వకపోవడం, గత ఏడాది వరకూ ఈ కఠిన నిబంధన లేకపోవడంతో విద్యార్థులు అయోమయానికి గురయ్యారు. ఎంసీజే ప్రథమ సంవత్సరంలో 40 మంది విద్యార్థులు ఉండగా కేవలం ముగ్గురు మాత్రమే ఇంటర్నల్స్ రాశారు. రెండో సంవత్సరంలో కొందరికి అనుమతి ఇచ్చినా, హెచ్‌ఓడీ తీరుకు నిరసనగా మిగిలిన విద్యార్థులు ఇంటర్నల్స్‌ను బాయ్‌కాట్ చేశారు. వర్కింగ్ పీపుల్స్, వర్కింగ్ జర్నలిస్టులు రోజూ క్లాసులకు హాజరు కాలేరని, వెసులుబాటు ఇవ్వాలని కోరారు. వి వాంట్ జస్టిస్.. అంటూ వర్సిటీ ఆవరణలో నినాదాలు చేశారు. ఎగ్జామ్ గది ఎదుట నిరసన తెలిపారు.



కొనసాగుతున్న నిర్మాణాలు

అక్రమ నిర్మాణాలను కూల్చివేసినా..

అధికార పార్టీ నేతల అండతో పనులు ప్రారంభం

పేట్‌బషీరాబాద్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): అనుమతుల్లేని నిర్మాణాలను అధికారులు కూల్చివేసినా.. మళ్లీ నిర్మాణలు కొనసాగుతున్నాయి. దూలపల్లి ఎన్టీఆర్ విగ్రహం నుంచి జీడిమెట్ల పారిశ్రామికవాడకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే 10 కమర్షియల్ దుకాణ సముదాయాలను నిర్మించారు. రెండు రోజుల క్రితం స్థానికుల ఫిర్యాదు మేరకు అధికారులు కూల్చివేయిస్తుండగా అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు, అతడి అనుచరులు ఎక్స్‌కవేటర్ అద్దాలను ధ్వంసం చేసి, సిబ్బందితో దురుసుగా ప్రవర్తించడంతో అక్కడి నుంచి వెనుదిరిగారు. 24 గంటలు కాకముందే అధికార పార్టీ నేతల అండతో నిర్మాణ పనులను ప్రారంభించారు. దీనిపై మునిసిపల్ కమిషనర్ వివరణ కోరదామని 'ఆంధ్రజ్యోతి' ఫోన్ చేయగా స్పందించలేదు.

సైబర్ నేరాలపై 4.8 లక్షల మందికి అవగాహన

హైదరాబాద్ సిటీ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సైబర్ జాగరూకత దివస్‌ను గురువారం నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సైబర్ క్రైం డీసీపీ బి. సాయిశ్రీ మాట్లాడుతూ సైబర్ నేరాలపై 4.8 లక్షల మందికి అవగాహన కల్పించామని తెలిపారు. 41 విద్యాసంస్థలు, 18 పార్కులు, 5 రెసిడెన్షియల్ కమ్యూనిటీలు, 4 కార్పొరేట్ సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిచామని పేర్కొన్నారు. ఎఫ్ఎం రేడియోలోనూ సైబర్ నేరాలు జరుగుతున్న తీరును వివరించి, అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించామన్నారు. మెట్రో రైల్ భాగస్వామ్యంతో ప్రయాణికులకు అవగాహన కల్పించామని డీసీపీ తెలిపారు.

తుదిమెరుగులు దిద్దుకుంటున్న హైటెక్‌సిటీ రైల్వేస్టేషన్



హైటెక్‌సిటీ, హఫీజ్‌పేట్ రైల్వేస్టేషన్లు

డిసెంబరులో ప్రయాణికులకు అందుబాటులోకి

హైదరాబాద్ సిటీ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): నగరంలో సరికొత్తగా రూపుదిద్దుకుంటున్న మరో రెండు రైల్వేస్టేషన్లను డిసెంబరులో ప్రారంభించేందుకు దక్షిణమధ్యరైల్వే అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. హైటెక్‌సిటీ, హఫీజ్‌పేట్ రైల్వేస్టేషన్లలో రూ. 55.16కోట్లతో చేపట్టిన పునరాభివృద్ధి పనులు తుదిదశకు చేరుకున్నాయి. హైటెక్‌సిటీ స్టేషన్‌లో రూ.25.95కోట్లతో చేపట్టిన రీడెవలప్‌మెంట్ పనులు 81శాతం పూర్తికాగా, హఫీజ్‌పేట్‌లో 84 శాతం పనులు పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. ఆయా స్టేషన్లలో ప్రధానంగా దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మిగిలిన పనులను నవంబరు చివరికల్లా పూర్తి చేసి డిసెంబరులో ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు అధికారులు తెలిపారు.

తెలుగు విశ్వవిద్యాలయం

సాహితీ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్ సిటీ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): తెలుగు సాహిత్యంలో ఉత్తమ రచనలను ప్రోత్సహించడానికి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రతీయేటా సాహితీ పురస్కారాలను ప్రదానం చేస్తోంది. 2024, 2025 సంవత్సరాలకు ప్రదానం చేసే పురస్కారాల ఎంపికకు పాఠకుల నుంచి సూచనలు, రచయితల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. 2021 జనవరి నుంచి 2024 డిసెంబరు మధ్యకాలంలో తొలిసారిగా ప్రచురణ పొందిన వాటిలో ఉత్తమంగా భావించిన రచనలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. రచయిత మరణించినా వారి రచనలను సూచించవచ్చన్నారు. వచన కవిత, పద్యకవిత, బాలసాహిత్యం, నవల, కథానికల సంపుటి, నాటకం/నాటికల సంపుటి, సాహిత్య విమర్శ, అనువాద సాహిత్యం, వచన రచన, రచయిత్రి ఉత్తమ గ్రంథం అనే 10 ప్రక్రియల్లో అన్ని ప్రక్రియలకు గాని, కొన్నింటికి గాని తమకు నచ్చిన గ్రంథాలను పురస్కారాలకు సూచించవచ్చన్నారు. సూచనలో ప్రక్రియ పేరు, గ్రంథం పేరు, రచయిత పేరు, చిరునామా, పేజీల సంఖ్య, ప్రచురణ సంవత్సరం, ప్రచురణకర్త పేరు పేర్కొనాలి. రచయితలు కూడా తమ గ్రంథాలను సూచించవచ్చన్నారు. కవితా సంపుటి అయితే కనీసం 60 పేజీలు, మిగతా ప్రక్రియల్లో పుటల పరిమితిలేదు. రచయితలు తమ దరఖాస్తులను రిజిస్ట్రార్, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, బాచుపల్లి ప్రాంగణం, సాయినగర్ రోడ్, మేడ్చల్, మాల్కాజిగిరి, హైదరాబాద్- 500118, చిరునామాకు ఈనెల 25వ తేదీలోగా పంపించాలని రిజిస్ట్రార్ కోరారు.

వ్యభిచార గృహంపై దాడి

● ఇద్దరు ఉగాండా యువతులను కాపాడిన పోలీసులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): వ్యభిచార గృహంపై రాచకొండ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, నాచారం పోలీసులు దాడిచేసి ఇద్దరు ఉగాండా మహిళలను కాపాడారు. కస్టమర్‌ను అదుపులోకి తీసుకున్నారు. డానియేల్ అనే వ్యక్తి నాచారం భవానీనగర్‌లో ఇల్లు అద్దెకు తీసుకుని ఉగాండాకు చెందిన ఇద్దరు యువతులతో వ్యభిచారం నిర్వహిస్తున్నాడు. లొకాంటో యాప్ ద్వారా కస్టమర్లను సంప్రదించిన అతడు వారికి మహిళల ఫొటోలు పంపి, ఆన్‌లైన్‌లో పేమెంట్ తీసుకొని కస్టమర్లను భవానీనగర్‌లోని వ్యభిచార గృహానికి పంపేవాడు. సమాచారం అందుకున్న పోలీసులు వ్యభిచార గృహంపై దాడి చేసి కండోమ్‌లతోపాటు, డబ్బు, ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. కస్టమర్ సంపత్ కుమార్ మోహితేపై కేసు నమోదు చేశారు. డానియేల్ పరారీలో ఉన్నాడని తెలిపారు.

15న 'ఆమ్ ఆద్మీ' ర్యాలీ

పేట్‌బషీరాబాద్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో చెత్తను ఏరివేయడానికి ఆమ్‌ఆద్మీ పార్టీ ఈనెల 15న చింతల్ నుంచి కుత్బుల్లాపూర్ వరకు చీపుళ్లతో ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ కుత్బుల్లాపూర్ డివిజన్ ఇన్‌చార్జి ఎస్.ఎల్ వివేకానందాచారి తెలిపారు. సాయంత్రం 4 గంటలకు నిర్వహించే ర్యాలీకి ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ ప్రధాన ప్రతినిధి అడ్వకేట్ ప్రియాంక కక్కర్ హాజరవుతారని, పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, నాయకులు హాజరు కావాలని కోరారు. అనంతరం చింతల్‌లో జరిగే సభలో ప్రజలనుద్దేశించి ప్రియాంక కక్కర్ మాట్లాడుతారన్నారు.

తాగునీటి లీకేజీలకు అడ్డుకట్టేది?

- వాల్వ్‌ల నుంచి వృథాగా పోతున్న నీరు
- మరమ్మతులపై జలమండలి నిర్లక్ష్యం
- పలు ప్రాంతాలకు సరిపడా అందని నీరు
- అవస్థలు పడుతున్న కాలనీల ప్రజలు

పేట్‌బషీరాబాద్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : జలమండలి అధికారుల నిర్లక్ష్యం కారణంగా విలువైన తాగు నీరు రోడ్డు పాలవుతోంది. జీడిమెట్ల డివిజన్‌లోని అంగడిపేట సర్వీస్ రోడ్డులోని తాగునీటి సరఫరాను విప్పే వాల్వ్ నుంచి నీరు పైకి చిమ్ముతోంది. హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీ కమాన్ వద్ద వాల్వ్ నుంచి నీరు లీకేజీ అవుతూ రాఘవేంద్ర కాలనీ ప్రధాన రోడ్డులో నిలుస్తోంది. ఈ ప్రధాన రహదారిపై నిలిచిన తాగునీరు అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. తాగునీరు వృథా అవుతోందని జలమండలి అధికారులకు స్థానికులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆయా ప్రాంతాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డివిజన్‌లోని కొన్ని ప్రాంతాల్లో తాగునీరు రావడం లేదని ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా అధికారులు లీకేజీలను అరికట్టడం లేదా.. కాలనీల్లోకి నీరు ఎందుకు సరిగా రావడం లేదో తెలుసుకొనేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించిన దాఖలాలు లేవని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి లీకేజీ అవుతున్న తాగునీటి వాల్వ్‌లకు మరమ్మతులు చేయించి, అన్ని కాలనీలకు నీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని జీడిమెట్ల డివిజన్ పలు కాలనీల వారు కోరుతున్నారు.



వాల్వ్ నుంచి ఎగిసి పడుతున్న తాగునీరు



వాల్వ్ నుంచి లీకేజీ అయి రహదారిలో నిలిచిన తాగు నీరు



ఎంపీఆర్ కన్వెన్షన్ నుంచి విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న బాలానగర్ ఏసీపీ నరేష్‌రెడ్డి,సీఐ గడ్డం మల్లేష్

సైబర్ సేఫ్టీపై విద్యార్థులకు అవగాహన

గాజులరామారం/జీడిమెట్ల, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): సైబర్ సేఫ్టీలో భాగంగా సూరారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థులకు సైబర్ నేరాల పోలీసులు అవగాహన కల్పించారు. సూరారం మల్లారెడ్డి డెంటల్ కాలేజీలో విద్యార్థులు, మహిళలకు సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ రామిరెడ్డి, సూరారం పోలీస్ స్టేషన్ సీఐ సుధీర్‌కృష్ణ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అలాగే జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రీవిద్య జూనియర్ కళాశాల విద్యార్థులు బాలానగర్ ఏసీపీ నరేష్‌రెడ్డి, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ, జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. సుమారు ఐదు వందల మంది విద్యార్థులు ఎంపీఆర్ కన్వెన్షన్ నుంచి ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహ కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ మురళీగౌడ్ పాల్గొన్నారు.



హ్యాకథాన్‌లో పాల్గొన్న విద్యార్థులు

వీఎన్ఆర్‌లో ముగిసిన 'కన్వర్జెన్స్ హ్యాకథాన్'

నిజాంపేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : రెండు రోజుల పాటు జరిగిన కన్వర్జెన్స్ 2 కే 25 ఆర్ ది హ్యాకథాన్ గురువారంతో ముగిసింది. ఇది వారి 27వ వార్షిక జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం ఫ్లాగ్షిప్ ఈవెంట్‌గా నిలిచింది. 2 వేల కంటే ఎక్కువ మంది విద్యార్థులను ఒకే వేదికపై కలిపి సాంకేతికత సహకారం, సృజనాత్మకత, వాస్తవ ప్రపంచ సమస్యలకు పరిష్కారాలను రూపొందించేందుకే ఇలాంటి హ్యాకథాన్‌లు నిలుస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు.ఈ హ్యాకథాన్‌లో కొందరు యువ ఆవిష్కరణకర్తలు విజేతలుగా నిలిచారు. మొత్తం రూ.5 లక్షల విలువైన నగదు బహుమతులు, మెంటార్‌షిప్ అవకాశాలు, ఇంక్యుబేషన్ మద్దతు పొందే మార్గాలను పొందారు. ఈ పోటీల్లో పాల్గొనడం మాత్రమే కాదు.. ఈ హ్యాకథాన్ విద్యార్థుల సహకారం, సమయ నిర్వహణ, సమస్య పరిష్కారం సంభాషణ వంటి నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు దోహదం చేస్తుందని ప్రిన్సిపల్ సీడీ నాయుడు తెలిపారు.

మురుగునీటి కష్టాలు తప్పవా?

- పద్మానగర్‌లో నిత్యం లీకవుతున్న మురుగు
- దుర్వాసనతో స్థానికులు, వాహనదారులు అవస్థలు
- పట్టించుకోని అధికారులు

కుత్బుల్లాపూర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పద్మానగర్ ఫేజ్-2 రింగురోడ్డు నుంచి వాజ్‌పేయినగర్‌లోని తెలంగాణ తల్లి చౌరస్తా వరకు రోడ్డు బురద, మురుగునీటితో దుర్గంధ భరితంగా మారింది. ఆరు నెలలుగా ఈ రోడ్డులోని పానీపురి బండి వద్ద డ్రైనేజీ మ్యాన్‌హోల్ శిథిలమై మురుగునీరు లీకవుతోంది. ఈ మురుగునీరంతా 300 మీటర్ల పొడవులో రోడ్డుపై పారడం వల్ల దుర్గంధం వెదజల్లుతోందని, దుర్వాసనతో ఇళ్లలో అన్నం కూడా సహించడం లేదని స్థానికులు వాపోతున్నారు..

ఈ రోడ్డు రకపోకలు సాగించే వాహనదారులు మరీ ఇబ్బందులకు గురవుతున్నారు. కొందరు ఈ రోడ్డుపై ఉన్న మురుగునీటిలోంచి వెళ్లలేక వేరే మార్గంలో వెళ్తున్నారు. మురుగు విషయంపై అధికారులకు ఫిర్యాదు చేస్తే తూతూ మంత్రంగా వచ్చి పనులను చేసి వెళ్లిపోవడం, మరుసటి రోజు నుంచే మళ్లీ మురుగునీరు లీకవడం పరిపాటిగా మారిందని స్థానికులు, వాహనదారులు చెప్తున్నారు. సంబంధిత విభాగం ఉన్నతాధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.



మురుగునీరు లీకవుతున్న మ్యాన్‌హోల్



రోడ్డుపై పారుతున్న మురుగునీరు



సిగ్నల్స్ పని చేయక ఇష్టానుసారంగా వెళ్తున్న వాహనదారులు

సిగ్నల్స్ పని చేయక వాహనదారుల అయోమయం

కుత్బుల్లాపూర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ సిగ్నళ్లు పని చేయక వాహనదారులు అయోమయానికి గురవుతున్నారు. టీఎస్ఐఐసీ సబ్ స్టేషన్ నుంచి దూలపల్లి వైపు వెళ్లే రోడ్డులోని సిగ్నళ్లు గురువారం పని చేయలేదు. దీంతో వాహనదారులు అయోమయానికి గురి కాగా, కొందరు ఇష్టానుసారంగా వెళ్లడంతో ఒకరి వాహనానికి మరొకరి వాహనం తగిలి వాగ్వాదం చేసుకున్న ఘటనలు జరిగాయి. వాహనదారులు ఇష్టానుసారంగా వెళ్లడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశముందని, ట్రాఫిక్ సిగ్నల్స్‌కు వెంటనే మరమ్మతులు చేయించాలని స్థానికులు, వాహనదారులు ట్రాఫిక్ పోలీసులను కోరుతున్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న కళాశాల అధ్యాపకులు, మెడికల్ విద్యార్థులు

మమత మెడికల్ కళాశాలలో

'ఒక ప్రపంచం, ఒక ఆరోగ్య దినోత్సవం'

నిజాంపేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : బాచుపల్లిలోని మమత అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లోని కమ్యూనిటీ విభాగం వారు 'ఒక ప్రపంచం- ఒక ఆరోగ్య దినోత్సవం' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రధాన క్యాంపస్‌లో వైద్య, నర్సింగ్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మానవ, జంతు, పర్యావరణం, ఆరోగ్యం పరస్పర సంబంధాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన ప్రపంచం కోసం సహకార ప్రయత్నాలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. మెడికల్ సూపరింటెండెంట్, మమత మెడికల్ కాలేజీ డీన్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్, ఉప ప్రధానోపాధ్యాయులు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, నోడల్ అధికారి హాజరయ్యారు. ర్యాలీలో పాల్గొన్న వారందరూ 'ఒక ప్రపంచం, ఒక ఆరోగ్యం'పై పతిజ్ఞ చేశారు.

నిద్రలో భవనం

పైనుంచి పడి వ్యక్తి మృతి

నిజాంపేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు భవనం మొదటి అంతస్తు పైనుంచి పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. బాచుపల్లి పోలీసుల కథనం ప్రకారం.. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్‌గృహకల్పలో భాస్కర్ (50) పదేళ్లుగా నివాసముంటున్నాడు. చిన్న చిన్న పనులు చేసుకొనే ఇతను మద్యం తాగి ఎక్కడ పడితే అక్కడ పడుకునేవాడు. ఈనెల 5న రాజీవ్‌గృహకల్పలోని బ్లాక్‌నెం. 87 సమీపంలో నిర్మాణంలో ఉన్న భవనం మొదటి అంతస్తులో భాస్కర్ పడుకున్నాడు. నిద్రలో దొర్లి భవనంపై నుంచి కిందపడిపోయాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది అతడిని పరీక్షించి అప్పటికే మృతి చెందినట్టు వెల్లడించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మేడ్చల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడు భాస్కర్ వివరాలు ఎవరికైనా తెలిస్తే బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సీఐ సతీష్‌కుమార్ కోరారు.

ఘనంగా రుద్రహోమం

కుత్బుల్లాపూర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ మాణిక్యనగర్‌లోని కామాక్షి సమేత ఏకాంబ్రనాథ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో గురువారం రుద్రహోమం, చండీహోమం ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాణిక్యానగర్ అసోసియేషన్ సభ్యులు ఆలయాన్ని పునర్నిర్మించడం వల్ల భక్తుల్లో ఆధ్యాత్మికత పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, కలీమ్, ప్రవీణ్, నాగరాజు, ఇంద్రసేనారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న రఫీ

నాణ్యతతో అభివృద్ధి పనులు చేపట్టాలి

కుత్బుల్లాపూర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : చింతల్ డివిజన్ పరిధి భగత్‌సింగ్‌నగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహ్మద్ రఫీ గురువారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.60 లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, నాణ్యతతో పనులు చేయాలని కాంట్రాక్టర్లను కోరారు. వర్షాకాలంలో వరద నీరు వెళ్లేలా రోడ్డును వేయాలన్నారు. భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోళ్ల సమస్యలు రాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు , స్థానికులు పాల్గొన్నారు.

వర్సెడ్ బ్లూమ్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

నిజాంపేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : విశ్వగురు వరల్డ్ రికార్డు సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 20న అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా వర్సెడ్ బ్లూమ్ అవార్డ్స్ కోసం నామినేషన్లు ఆహ్వానిస్తున్నట్లు విశ్వగురు వరల్డ్ రికార్డు సంస్థ వ్యవస్థాపకుడు సీఈఓ సత్యవోలు రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. చిత్ర లేఖనం, సాహిత్యం, సంగీతం, క్రీడలు, నృత్యం, గానం, చదరంగం, విలువిద్య, నటన, దర్శకత్వం, ఫొటోగ్రఫీ, మిమిక్రీ, కథలు చెప్పడం, కథలు రాయడం, కవిత్వం, సమాజ సేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ, రక్తదానం, మైమ్, శిల్పం, క్రీడలు, సాహసం, విద్య తదితర విభాగాల్లో ప్రతిభ చూపిన వారు అవార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని రాంబాబు తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 12వ తేదీ లోపుగా పంపాలని ఆయన కోరారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెం. 9959971679 సంప్రదించవచ్చన్నారు.

రోడ్డుపై చెత్త వేసిన వ్యక్తికి రూ. వెయ్యి జరిమానా

దుండిగల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపల్ పరిధి బహదూర్‌పల్లి వార్డులో మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపై చెత్త వేస్తున్న ఓ వ్యక్తిని మున్సిపాలిటీ అధికారులు గుర్తించి రూ. వెయ్యి జరిమానా విధించారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాల్లో, అన్ని వార్డుల్లో సీసీ కెమెరాల ద్వారా రోడ్లపై చెత్త వేసే వారిని గుర్తించి వారికి ఇదే విధంగా జరిమానా విధిస్తామని కమిషనర్ వెంకటేశ్వర నాయక్ తెలిపారు. మున్సిపాలిటీలోని ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చెత్తను తడి, పొడిగా వేరు చేసి మీ ఇళ్ల ముందుకు వచ్చే స్వచ్ఛ ఆటోవారికి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాద్విక్, జవాన్, సురేందర్ పాల్గొన్నారు.



కుక్కలను పట్టుకుంటున్న 'బ్లూక్రాస్' సిబ్బంది

వీధి కుక్కలను పట్టుకెళ్లిన 'బ్లూక్రాస్'

దుండిగల్, నవంబరు 6 (ఆంధ్ర జ్యోతి) : దుండిగల్ మున్సిపల్ పరిధి మల్లంపేట, బౌరంపేటల్లో వార్డుల పరిధిలో వీధి కుక్కల సమస్య ఎక్కువగా ఉన్నట్లు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ బ్లూక్రాస్ సొసైటీ వారిని సంప్రదించారు. దీంతో గురువారం 'బ్లూక్రాస్' సిబ్బంది వచ్చి మల్లంపేట, బౌరంపేట పరిధిలో 14 వీధి కుక్కలను పట్టుకొని తీసుకెళ్లారు. బ్లూక్రాస్ సొసైటీ వారు ఈ కుక్కలకు స్టెరిలైజేషన్ చేయించి, రెబీస్ టీకాలను వేస్తారని కమిషనర్ పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో వీధి కుక్కల సమస్యలుంటే 8801110293, 7995824443 నెంబర్లకు ఫోన్ చేయాలని కమిషనర్ సూచించారు.

'టెన్నిస్ కోర్టు టెండర్‌ను రద్దు చేయాలి'

నిజాంపేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట కార్పొరేషన్‌లో టెన్నిస్ కోర్టు నిర్వాహకుడు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాడని, వెంటనే అతడి టెండర్‌ను రద్దు చేయాలని పలువురు క్రీడాకారులు విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో పలువురు టెన్నిస్ క్రీడాకారులు మున్సిపల్ కార్యాలయంలో అదనపు కమిషనర్‌కు, రెవెన్యూ అధికారికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్, క్రీడాకారులు మాట్లాడుతూ, ప్రగతినగర్‌లోని టెన్నిస్ కోర్టు నిర్వహణ కోసం టెండర్ దక్కించుకున్న రాంబాబు అనే కోచ్ క్రీడాకారుల నుంచి నెలకు వెయ్యి రూపాయల ఫీజు వసూలు చేయాల్సి ఉండగా, టెండర్ నిబంధనలకు విరుద్ధంగా రూ. 3 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాడని, లేదంటే టెన్నిస్ ఆడనీయనని 2 నెలలుగా ఇబ్బంది పడుతున్నాడని వారు ఆరోపించారు. బుధవారం కొందరు క్రీడాకారులు తాము వెయ్యి రూపాయలు మాత్రమే చెల్లిస్తామంటే కోర్టులోకి రావద్దని బెదిరించడమే కాకుండా క్రీడాకారులపై బాచుపల్లి పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేశాడని పేర్కొన్నారు. అధికారులను కలిసి వారిలో అమలేశ్వరి, అరుణ్‌రావు, చందు, ముఖేష్, పాండు, శ్రీధర్, శివశంకర్, రిషికేష్‌రెడ్డి, సుమన్, కిరణ్‌కుమార్, విశ్వనాథ్ , శ్రీధర్‌రెడ్డిలు ఉన్నారు.

పాఠశాల అభివృద్ధి నిధులు దుర్వినియోగం

● టీఎస్‌యూటీఎఫ్ ఆరోపణ

నిజాంపేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : పాఠశాల అభివృద్ధి చెందడంలో ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకమని, అయితే, 'కంచె చేను మేసిందనే' చందంగా నిజాంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడే నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డాడని మేడ్చల్ జిల్లా టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షుడు జయసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి మదన్‌రెడ్డి ఆరోపించారు. పాఠశాల అభివృద్ధి నిధుల దుర్వినియోగంపై వారు గురువారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. పీఎంఎస్‌హెచ్ఆర్ నిధులను దుర్వినియోగం చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని జయసింహారెడ్డి, మదన్‌రెడ్డి పేర్కొన్నారు. అతడిపై చర్యలు తీసుకోవాలని అధికారులను వారు డిమాండ్ చేశారు.

రేషన్ షాపు

నిర్వాహకుడిపై కేసు

కూకట్‌పల్లి, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్‌లోని ఓ రేషన్‌దుకాణంలో 24 కిలోల బియ్యానికి బదుల 22 కిలోలు మాత్రమే ఇస్తున్నారని కాలనీవాసులు సామాజిక మాధ్యమంలో తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ విషయాన్ని పలువురు సివిల్ సప్లై అధికారుల దృష్టికి తతీసుకెళ్లగా వారు వెంటనే స్పందించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సదరు రేషన్ దుకాణం(ఎఫ్‌పీఎస్ నంబర్ 338409)పై గురువారం దాడి చేశారు. రేషన్ దుకాణంలో విచారణ చేసిన అనంతరం షాపు నిర్వాహకుడిపై 6ఏ కేసు నమోదు చేశారని బాలానగర్ ఎస్ఎస్‌ట కల్యాణ్ తెలిపారు. పూర్తి నివేదికను సివిల్ సప్లై ఉన్నతాధికారులకు పంపిస్తున్నామన్నారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు నడుచుకుంటామని తెలిపారు.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | పున్నారావు: 9985921366